ప్రజాశక్తి

శుక్రవారం 28 నవంబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా





మహాసభలో మాట్లాడుతున్న ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, హాజరైన ప్రతినిధులు

కార్మిక వ్యతిరేక విధానాలపై

ఐక్య ఉద్యమం

- వర్క్ ఔట్ సోర్సింగ్, లేబర్ కోడ్లను ఐక్యంగా తిప్పికొడదాం
- ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర మహాసభలో కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-విజయవాడ

కార్మికులందరూ భుజం భుజం కలిపి ఐక్యంగా ఉద్యమిస్తేనే మునిసిపల్ రంగంలో ముంచుకొస్తున్న వర్క్‌ఔట్ సోర్సింగ్ విధానాన్ని తిప్పికొట్టడంతో పాటు ఇతర హక్కులు సాధించుకోగలమని, అందుకు కార్మికులు సంసిద్ధంగా ఉండాలని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు.యూనియన్ నగర 11వ మహాసభ మన్నెం డేవిడ్, జి.ప్రభాకర్‌రెడ్డి ప్రాంగణం (ఎంబివికె) లో గురువారం జరిగింది. ముందుగా యూనియన్ జెండాను సీనియర్ నాయకులు సింగపల్లి ఎల్లారావు ఆవిష్కరించారు. ఇటీవల కాలంలో మృతిచెందిన సిపిఎం అఖిలభారత పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, మునిసిపల్ రంగంలో విశేష కృషి చేసిన మన్నెం డేవిడ్, జి.ప్రభాకర్‌రెడ్డి, వివిధ ఘటనల్లో మృతిచెందిన మునిసిపల్ కార్మికులకు యూనియన్ నాయకులు సంతాపం తెలిపారు. వేదికపై మన్నెం డేవిడ్, ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాలకు ఉమామహేశ్వరరావు, చిగురుపాటి బాబూరావు, ఇతర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు జ్యోతిబాస్, టి తిరుపతమ్మ, జె నాగరాజు, జె చిన్న అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. సభనుద్దేశించి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని మునిసిపాలిటీల్లో అతి తక్కువ వేతనాలైనప్పటికీ ఆప్కాస్ కార్మికులు గొడ్డు చాకిరీ చేస్తున్నారన్నారు. ఆ పనిని కూడా లేకుండా చేసేందుకు 'వర్క్ ఔట్ సోర్సింగ్' విధానాన్ని ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. నెల్లూరులో పలు డివిజన్లలో ఈ విధానాన్ని అమలు చేయబోగా స్థానిక కార్మికులు సిఐటియు అండతో వీరోచితంగా పోరాడి తిప్పికొట్టారని తెలిపారు. ఏలూరులో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారని, రాష్ట్ర వ్యాప్తంగా (మిగతా 2లో)


జిజిహెచ్‌లో కేన్సర్ చికిత్స...

'లినాక్'కు ప్రతిపాదనలు

అధికారులను ఆదేశించిన మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో కేన్సర్ వైద్య సేవలు మరింత మెరుగుపరిచే చర్యల్లో భాగంగా 'లీనాక్' (లీనియర్ యాక్సిలరేటర్) పరికరాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేటు కార్యాలయంలో విజయవాడ లోక్‌సభ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), నగర ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహనరావులతో మంత్రి సత్యకుమార్ గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విజయవాడ జీజీహెచ్ అభివద్ధి గురించి చర్చించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కేన్సర్ వెద్య సేవల్లో ముఖ్యమైన లినాక్ పరికరాన్ని ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ కేన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉన్నత వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'లినాక్' ఏర్పాటుకు అవసరమైన స్థలం గుర్తింపు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి (సామాజిక బాధ్యత) ఆర్థిక సహకారం అందేందుకు ఉన్న మార్గాలను పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని చర్చల్లో పాల్గొన్న డైరెక్టరేటు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను ఆదేశించారు. కేన్సర్ కణాలను నాశనం చేసేందుకు ఉపయోగించే ఈ పరికరం ఏర్పాటుకు (మిగతా 2లో)





సమృద్ధిగా ఇసుక నిల్వలు

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఇసుక కొరత రాకుండా సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం గురువారం జరిగింది. జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు తీసుకుంటున్న చర్యలపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న కాలంలో నిర్మాణ అవసరాలకు ఇసుక కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అందుకు అన్ని ఇసుక స్టాక్ యార్డుల్లో సమృద్ధిగా ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమతుల మేరకు జిల్లాలో సెమీ మెకనైజ్డ్ విధానంలో యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టాలన్నారు. కృష్ణా నదికి వరదలు తగ్గిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా మరో నాలుగు ఇసుక రీచ్‌లను గుర్తించి టెండర్లను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న ఇసుక నిల్వలపై కలెక్టర్ ఆరా తీయగా ఉన్న ఇసుక రీచ్‌లలో దాదాపు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక వినియోగదారులకు అందుబాటులో ఉందని గనుల శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ, బందరు ఆర్డీవో కె.స్వాతి, గనుల శాఖ ఏడి శ్రీనివాసరావు, అసిస్టెంట్ జియాలజిస్ట్ కొండారెడ్డి, ఇరిగేషన్ శాఖ కేసి డివిజన్ ఈఈ రవికిరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని విస్తరణకే సిఎం మొగ్గు

- 29 గ్రామాలతో చిన్న మున్సిపాలిటీయే అవుతుందని వ్యాఖ్య
- రెండో విడత భూ సమీకరణకు సంకేతాలు !



ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇరవై తొమ్మిది గ్రామాలతో ఏర్పాటు చేసిన రాష్ట్ర రాజధాని అమరావతిని మరింత విస్తరించే ఆలోచనను ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి వ్యక్తం చేశారు. దీని ద్వారా రాజధానిని మెగా సిటీగా మార్చాలనే యోచనలో సిఎం ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయన రెండో విడత భూ సమీకరణకు సిద్ధమవుతామన్నట్లు పరోక్షంగా వ్యాఖ్యానించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం రాజధానిలోని 29 గ్రామాల రైతులతో ఆయన భేటీ అయ్యారు. ఈసందర్భంగా తెలంగాణా రాజధాని హైదరాబాద్ తరహాలో అమరావతిని అభివృద్ధి చెందాలంటే 29 గ్రామాల పరిధి సరిపోదని వ్యాఖ్యానించారు. 29 గ్రామాలకే రాజధానిని పరిమితం చేస్తే అది ఒక చిన్న మున్సిపాలిటీగానే మిగిలిపోతుందని చెప్పారు. అమరావతి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే విస్తరణ అనివార్యమని రైతులకు స్పష్టం చేశారు. దీంతో మలివిడత భూ సమీకరణ అనివార్యంగా కన్పిస్తోంది. మలి విడతలో 34 వేల ఎకరాల భూములను రాజధాని కోసం తీసుకునేందుకు సిఆర్‌డిఎ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈమేరకు మలివిడత భూ సేకరణకు సంబంధించిన విధి విధానాలతో మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఈ ఏడాది జూలై ఒకటో తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో రాజధాని అమరావతికి భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చిన ప్యాకేజీనే మలి విడతలో కూడా అమలు చేయనున్నారు. రాజధాని నిర్మాణంలో భాగంగా భూములిచ్చే రైతులకు ఒనగూరు ప్రయోజనాలు వివరిస్తూ ఈ నోటికేషన్ విడుదల చేశారు. 2015లో మొదటి విడత భూములు అప్పగించిన రైతులకు అందించిన ప్యాకేజీని రెండో విడతలోకూడా కొనసాగించారు. మలి విడతలో గుంటూరు జిల్లా తాడికొండ, పెదకాకాని, పల్నాడు జిల్లా అమరావతి, పెదకూరపాడు మండలాల్లోని 24 గ్రామాలకు చెందిన రైతుల నుంచి (మిగతా 7లో)



సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకులు ఎల్లారావు

మొదటిపేజీ తరువాయి

ఐక్య ఉద్యమం

ఇదే విధానాన్ని అన్ని మునిసిపాలిటీల్లో అమలు చేయాలని కూటమి ప్రభుత్వం ఉవ్విళ్లూరుతుందని, కార్మికులు చైతన్యవంతమై ఈ విధానాన్ని తిప్పికొట్టాలన్నారు. సమ్మె కాలపు ఒప్పందాల అమలు కోసం కార్మికులు కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధం కావాలలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చి సమ్మె హక్కును, సంఘం పెట్టుకునే హక్కును కాలరాసిందని, ఈ కోడ్‌కు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపున్చిఌ్చరు. విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభల చివరి రోజున జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పని చేస్తున్న ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చేయాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలపు హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుందని మండిపడ్డారు. రూ.3 వేల నుంచి రూ.21 వేల వరకు వేతనాలు పెంచుకున్నామంటే కార్మికుల ఐక్యత, పోరాటం వల్లే సాధ్యమైందన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థలో నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులను కట్టుబానిసలుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చాందన్నారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా నిలిచి యూనియన్‌ను బలోపేతం చేయాలన్నారు. ఈ సభలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఇవి నారాయణ, చౌదరి, కె దుర్గారావు, ఎంవి సుధాకర్, ఎన్‌నాగేశ్వరరావు, బివి రాజు తదితరులు పాల్గొన్నారు. సభకు ముందుగా యూనియన్ నాయకులు ప్రవీణ్ గత కార్యక్రమాల నివేదికను, జ్యోతిబాస్ ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను ప్రతినిధులు ఆమోదించారు. మహిళా కార్మికుల కోలాటం ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

'లినాక్'కు ప్రతిపాదనలు

ఆస్పత్రిలో ప్రత్యేకంగా బంకర్‌ను ఏర్పాటుచేయాల్సి ఉందని అధికారులు వివరించారు. నిపుణులను రప్పించి, అనువైన ప్రదేశం గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ పరికరం సమకూర్చేందుకు సుమారు రూ.20 కోట్ల వరకు ఖర్చవుతుందన్నారు.

నర్సింగ్ కళాశాల విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చేసిన విజ్ఞప్తిపై మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు హాస్టల్ విషయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఔషధ నియంత్రణ శాఖ భవనాన్ని తాత్కాలికంగా ఉపయోగించుకునేలా ఉన్నతాధికారులతో మాట్లాడతానని చెప్పారు. దీనిపై త్వరలోనే సానుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పాత ప్రభుత్వాసుపత్రిలో మాతా, శిశువైద్య సేవల విస్తరణలో భాగంగా నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విజయవాడ జీజీహెచ్లో సేవలు పొందే వారి సంఖ్య భారీగా పెరిగిందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వీరి అవసరాలకు తగ్గట్లు కొత్త, పాత ఆసుపత్రుల్లో అభివద్ధి పనులు చేపట్టేందుకు సుమారు రూ.80 కోట్ల వరకు అవసరం ఉందని ప్రజాప్రతినిధులు మంత్రి దష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ పీజీ వైద్య సీట్ల పెంపునకు తగ్గట్లు కేంద్రం నుంచి వచ్చిన నిధుల వినియోగం ఎలా జరిగింది, విజయవాడ జీజీహెచ్‌లో ఏయే పనులు చేపట్టారో నివేదించాలని డిఎంఇని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంఈ డాక్టర్ రఘునందన్, అదనపు డీఎంఈ డాక్టర్ వెంకటేశ్, విజయవాడ జీజీహెచ్ ఇన్చార్జి సూపరింటెండెంటు డాక్టర్ శ్యాం, ఆంకాలజిస్ట్ విభాగ అధిపతి డాక్టర్ నెహ్రూ, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివద్ధి సంస్థ (ఎపిఎంఎస్‌డిసి) ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK FIRDOSE ,S/O. SHAIK MAHABOOB JANI (Old Name), residing at 18-447, Darussalam, Eidga Road, Near Madina Masjid, Siddiq Nagar, Kanuru, Vijayawada (Rural) Autonagar, Krishna, Andhrapradesh 520 007. My Name has been changed to **SHAIK FIRDOS, S/O. SHAIK MAHABOOB JANI (New name)**. Here after my name is known as **SHAIK FIRDOS, S/O. SHAIK MAHABOOB JANI (New name).**

వేలంప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No.3/ 2023 in O.S.No. 36 /2020

Between :

కూనపరెడ్డి ప్రసాద్ ....D. Hr

మరియు

యర్రపోతు నాగరాజు ...J. Dr

పై నెంబరు E.P.లోశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పైనెంబరు వారెంటు బాకీ వసూలు నిమిత్తము యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.15.12.2025న ఉదయం గం.10.30ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున సదరు వేలం పాటలో పాల్గొనేవారు వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును అని యిందుమూలంగా యావన్మందికీ తెలియ జేయటమైనది.

షెడ్యూలు : కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారియిలాకా, మచిలీపట్నం మున్సిపల్ ఏరియాలోని J.Dr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో కలిగి యుండి ఈ నెంబరు డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి వేలం వేయించ వలసిన **స్థిరాస్థి వివరము:** వార్డు 14, రెవెన్యూ వార్డు నెం. 4లో R.S. నెం. 234, 235/4, 235/2, 236లలో 43వ ప్లాట్ 235.5 చ.గ.ల. స్థలములో డోర్ నెం. 14/194-G నెంబరున నిర్మిచబడిన R.C.C. బిల్డింగ్‌కు హద్దులు:

EAST:Compound Wall of the EP schedule property Flat No.42, 53feet, SOUTH : Compound wall of the EP schedule property flat No.50, 40feet, WEST: Compound wall of the EP schedule property flat no.44, 53 feet, NORTH : Compound Wall of the EP Schedule Property by the side bypass road, ఈ హద్దుల మధ్య వార్డు నెం. 14, రెవెన్యూ వార్డు నెం. 4లో R.S. నెం. 234, 235/4, 235/2, 236లలో 43వ ఫ్లాట్ 235.5 చ.గ. ల స్థలములో డోర్‌నెం.14/194-G నెంబరున నిర్మించబడిన R.C.C. బిల్డింగుకు అమర్చబడి వున్న ఎలక్ట్రికల్ ఫిట్టింగులు మరియు యావద్వి శిష్ట కలప సా మాన్లతో సహా.

D.Hr కిమ్మత్తు : రూ.10,00,000/-

అమీనా కిమ్మత్తు :రూ. 25,00,000/-

NOTE: E.C. దాఖలా అన్యా క్రాంతములు ఏమియు లేవు.

పేర్ని సురేష్ బాబు
D.Hr **తరపున న్యాయవాది**
ఈడేపల్లి, మచిలీపట్నం
సెల్ నెం. 9346422969.

మచిలీపట్నం,
ది.26.11.2025

BEFORE THE HONOURABLE CO-OPERATIVE TRIBUNAL OF ANDHRA PRADESH AT VIJAYAWADA
O.P No. 12 of 2025

Between:
Peoples Mutually Aided Co-operative Credit Society Limited, Rep by its Authorized Signatory ...Petitioner

AND

Medikonda Sailaja& 3 others ...Respondents

To,
Respondent -2
R-2, Itta Francis Xavier, S/o. Jawaharlal Nehru, R/o. D. No. 1-36, Neppalli Village, Kankipadu Mandalam, Krishna Dt, Pin Code-521 245.

You are hereby informed that in the above proceedings, you have to appear before the above Honourable court, on 15-12-2025, at 10:30 a.m. either in person or through your advocate. In case of your non appearance before the above Honourable court, the matter will be adjudicated in your absence.

B.O.
U.R.P. Srinivas, Advocate,
F-1, Ankur Complex,
Governorpet,

VIJAYAWADA,
Dt: 21.11.2025.

IN THE HONOURABLE COURT OF PRINCIPAL DISTRICT JUDGE-CUM-MACT VIZIANAGARAM
M.O.P. 188/2024

Between:
Kothapalli Padma and others ...Petitioners
And :
Muthu M. and others .....Respondents

NOTICE

TO
R-5 M/S VANISH TRAVELS REP. BY ITS PROPRIETOR, THOTA SAI DEEP, PROPRIETOR OF BUS BEARING NO. AP 04 TW 8687, RESIDENT OF DOOR NO. 27-12-5, ALI BAIG STREET, GOVERNOR PETA, VIJAYAWADA, KRISHNA DISTRICT, ANDHRA PRADESH

Please take notice that the above named petitioners filed the above M.O.P. against you and others for claiming of compensation with interest and costs and the matter coming for your appearance and stands posted to **16-12-2025** on that day you are personally or through Advocate attend before the Honourable court at **10:30 AM** failing which the Honourable court is decided under the court of law.

G.K. SUNDARA RAO
Advocate, VIZIANAGARAM (A.P)
Mob: No. 94418 78069

పేరు మార్పు/సవరణ

నేను ఎరికపాటి వెంకటేశ్వర రావు, S/o ఎరికపాటి కృపావరం రషీద్, నివాసం: డోర్ నెం.53-1-17/13, అరుల్ నగర్, గుణదల. ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు ఎరికపాటి వెంకటేశ్వరరావు (EARIKAPATI VENKATESWARA RAO) అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు పేరు సవరణ చేయగా **ఎరికిపాటి వెంకటేశ్వరరావు, S/o ఎరికిపాటి కృపావరం (ERIKIPATI VENKATESWARA RAO S/o ERIKIPATI KRUPAVARAM)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **ఎరికిపాటి వెంకటేశ్వరరావు** గా పిలవబడును.

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No. 422/2024

Between:
Canara Bank, Karlmarks Road Branch, Vijayawada, Rep. Bills Senior Manager K.V. Jaya Krishna .... Plaintiff

And

Grace Moulding Industries Rep. Bills Prop: AnjeRekula Kristu Babu, S/o Prabu dasu, R/o Polt No. 36, New Autonagar, Kanuru, Vijayawada - 520007 ... Defendande

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై దావా బాకి రు. 5,86,113,05 పై సలుకు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టు కోనుటకు పై కోర్టులో దావా దాఖలు చేపియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకోన నిమిత్తము ది. 05-12-2025వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గాని, లేక న్యాయవాది ద్వారా గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లెని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

విజయవాడ
తేది. 21/11/2025.

ఇట్లు
దాసు త్రివిక్రమవ్యాస్,
వాది బ్యాంకు తరుపు న్యాయవాది. గాంధినగర్,
విజయవాడ - 520007
సెల్ నెం. 6281451118

గ్రామ పంచాయతీ కార్యాలయం - రాఘవాపురం

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 12.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, రాఘవాపురం గ్రామ పంచాయతీ సంబంధించి ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది. 23-3-2025వ తేదీ ఉదయం గం. 11.00 నుండి మద్యాహ్నం గం. 1.00ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు సాయంత్రం గం. 2.30 ని. లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట లేక తిరస్క రించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

కాలపరిమితి : ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	వీధి లైట్ల నిర్వహణ .. ఒకరు	రూ. 1000/-
2.	పారిశుద్ధ్య పనుల నిర్వహణ.. ఒకరు	రూ. 1000/-

గమనిక: 1.గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన వారికి ప్రాధాన్యత. 2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును. 3.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపబడును.

పెసరమల్లి సురేష్
సర్పంచ్, రాఘవాపురం,

ఆకుల హనుమంతరావు,
పంచాయతీ కార్యదర్శి, రాఘవాపురం.

గ్రామ పంచాయతీ కార్యాలయం - జమ్మవరం

వీరులపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 5.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం జమ్మవరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2025-26 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 15.3.2025 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మద్యాహ్నం గం. 2.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి : ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	వీధి విద్యుత్ దీపాలు నిర్వహణ 01	రూ.1000/-
2.	మంచినీటి నిర్వహణ కు 01	రూ.1000/-

గమనిక: .1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును
3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు.
4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

మల్లెల అనూష రాణి
సర్పంచ్, జమ్మవరం గ్రామ పంచాయతీ.

పి.మౌనిక
పంచాయతీ కార్యదర్శి, జమ్మవరం
వీరులపాడు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

గ్రామ పంచాయతీ కార్యాలయం - మాగల్లు

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 7.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం మాగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2025-26 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 15.3.2025 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మద్యాహ్నం గం. 2.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి : ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణ కు 01	రూ. 1000/-
2.	వీధి విద్యుత్ దీపాలు నిర్వహణ 01	రూ.1000/-
3.	మంచినీటి నిర్వహణ కు 01	రూ.1000/-

గమనిక: .1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును. 3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు. 4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

గుంటి ఆశాజ్యోతి,
సర్పంచ్, మాగల్లు గ్రామ పంచాయతీ.

కనగాల రవి కుమార్,
పంచాయతీ కార్యదర్శి, మాగల్లు
నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

గ్రామ పంచాయతీ కార్యాలయం - సోమవరం

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 12.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, సోమవరం గ్రామ పంచాయతీ సంబంధించి ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది. 23-3-2025వ తేదీ ఉదయం గం. 11.00 నుండి మద్యాహ్నం గం. 1.00ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు సాయంత్రం గం. 2.30 ని. లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట లేక తిరస్క రించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

కాలపరిమితి : ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	వీధి విద్యుత్ దీపాలు నిర్వహణ 01	రూ.1000/-
2.	మంచినీటి నిర్వహణ కు 01	రూ.1000/-

గమనిక: .1.గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన వారికి ప్రాధాన్యత. 2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును. 3.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపబడును.

పి.వెంకట నారాయణ
సర్పంచ్, సోమవరం గ్రామ పంచాయతీ.

యు.సాయి
పంచాయతీ కార్యదర్శి, సోమవరం


హోంగార్డు సెల్ఫీ వీడియోపై విచారణ : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న హెూంగార్డ్ సెల్ఫీ వీడియోపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు తెలిపారు. విధి నిర్వహణలో తాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, సహ ఉద్యోగుల నుంచి వేధింపులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ హెూంగార్డ్ సామాజిక మాధ్యమాల్లో ప్రకటించిన ఆవేదనాత్మక వీడియోను గమనించిన వెంటనే, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. విచారణ నివేదిక అందిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పెంపు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, స్టడీ సర్కిల్ విజయవాడ వారి ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి దరఖాస్తులను స్వీకరించుటకు గడువును పొడిగిస్తున్నట్లు కృష్ణా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి, జి.రమేష్ తెలిపారు. కావున అర్హత కలిగిన బి.సి., ఎస్.సి., ఎస్.టి., కులములకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తును డిసెంబర్ మూడవ తేదీ లోప జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి, కష్ణాజిల్లాలో దరఖాస్తులు అందించాలన్నారు. డిసెంబర్ 7న స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందని, అందులో ఉత్తీర్ణులు అయినవారికి మెరిట్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, స్టడీ సర్కిల్, గొల్లపూడి, విజయవాడ నందు శిక్షణ ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి, మచిలీపట్నం 9533400 378, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి, అవనిగడ్డ 9866256850, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి, గుడివాడ -9491751693 నెంబర్లను సంప్రదించాలన్నారు.

అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని వినతి



ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : మండలం లోని మాదాలవారిగూడెం లో గురువారం సిపిఎం గ్రామ పార్టీ ఆద్వర్యంలో అర్హులైన పేదలకు తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతిపత్రం కార్యదర్శి మమత కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బెజవాడ తాతబ్బాయి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 మాసాలు గడుస్తున్నా నేటికీ అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు శశికుమార్, సుబ్బయ్య, కోటేశ్వరరావు, బాబూరావు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్య కళాపీఠంలో ప్రవేశాలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళాపీఠంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి నాట్యంలో ప్రవేశాలు ప్రారంభమైయ్యాయి. ఈ నెల 20వ తారీకుతో ముగిసిన అప్లికేషన్ల పర్వంతో 133 మంది ప్రవేశాలకు దరఖాస్తులు దాఖలు చేసుకున్నారు. దానిలో సర్టిఫికెట్ కోర్సు 47, డిప్లమో 30, యక్షగానం 18, సాత్విక అభినయం 10, ఎంపిఏ 28 మంది చేరడానికి దరఖాస్తులు దాఖలు చేసుకున్నారు. వీరిలో సాత్విక అభినయం, యక్షగానం, ఎంపిఏకోర్సుల విద్యార్థిని విద్యార్థుల దరఖాస్తులు పరిశీలన, ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ నల్లగుళ్ళ వెంకటేశ్వరరావు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (మ్యూజిక్), పసుమర్తి హరినాథ శాస్త్రి (మదంగం), గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు ఫణి కుమార్ పాల్గొన్నారు.

పారా వెటర్నరీయన్లపై వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పశువైద్య డిగ్రీ లేకుండా వెటర్నరీ అనే పదం వాడకూడదని రాష్ట్ర పారా వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ చేసిన వ్యాఖ్యలు అనవసర వివాదాలు సృష్టిస్తున్నాయని ఏపి నాన్‌గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా చైర్మన్ ఏ. వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎం. వీరబాబులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాన్‌గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ ఫెడరేషన్‌తో పాటు గుర్తింపు పొందిన వెటర్నరీ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసియేషన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసియేషన్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ అండ్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా శాఖలు సంయుక్తంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 3 వేలు పైగా పారా వెటర్నరియన్లు దశాబ్దాలుగా వివిధ హెూదాల్లో పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక సేవలను సమర్థంగా అందిస్తున్నా రన్నారు. ఇండియన్ వెటర్నరీ కౌన్సిల్ యాక్ట్ ప్రకారం నాన్‌గ్రాడ్యుయేట్ వెటర్నరియన్లు మైనర్ వెటర్నరీ సర్వీసులు అందించవచ్చని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఇప్పుడు వెటర్నరీ పదం వాడకూడదని చెప్పడం అనవసర వివాదం సష్టించడమేనన్నారు.

బంగారం చోరీ కేసులో ఆటోడ్రైవర్ అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : గమ్యం చేరడం కోసం ఆటో ఎక్కిన వృద్ధురాలిపై దాడి చేసి మెడలో ఉన్న బంగారు గొలుసు తీసుకువెళ్లిన సంఘటనలో మచిలీపట్నం పోలీసులు దోపిడి కేసును చేధించారు. ఇనకుదురుపేట సిఐ పరమేశ్వరరావు గురువారం తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఖాలేఖాన్‌పేటకు చెందిన కాగిత కృష్ణవేణి అనే వృద్ధురాలు ఓ హోటల్‌లో పనిచేస్తుంటుంది. అయితే మంగళవారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో స్థానికంగా ఆటో ఎక్కగా ఆటోడ్రైవర్ వీరంకి వెంకటేశ్వరరావు తొందర దారిలో తీసుకెళ్తానని చెప్పి ఎవరూ లేనిచోట ఆపి ఆమెపై దాడి చేసి బంగారం వస్తువులు తీసుకోని వెళ్లిపోయాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు ఆటో డ్రైవర్ వెంకటేశ్వరరావును అరెస్టు చేసి బంగారాన్ని రికవరి చేశారు. దోపిడీ చేసిన బంగారంను నిందితుడు మచిలీపట్నం శ్రీనివాస జ్యువెలర్స్‌లో అమ్మి నగదు చేసుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ పిఎస్ వి సుబ్రహ్మణ్యం, అలీబేగ్ పాల్గొన్నారు.

రేపు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమా వేశం ఈ 29 తేదీ ఉదయం పది గంటలకు జిల్లా ప్రజా పరిషత్ కన్వెన్షన్ హాలు, మచిలీపట్టణంలో చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణాధికారి కె.కన్నమ నాయుడు తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ గౌరవ సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు కష్ణా/ఎన్‌టిఆర్./ఏలూరు జిల్లాల సంబంధిత అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

వివాదాస్పద చెరువు సమస్యలు కొలిక్కి



ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు చింతలమడలోని డ్రైనేజీ పోరంబోకు భూముల్లో వివాదాస్పద చెరువు సమస్య కొలిక్కి వచ్చింది. చెరువు తవ్వకాన్ని తొలి నుంచి వ్యతిరేకిస్తున్న రైతాంగం అనేక పర్యాయాలు ఆందోళన నిర్వహించి కలెక్టర్,ఎమ్మెల్యే, అధికారులకు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు అధికారులు చెరువు కట్టలు తొలగించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో చెరువులు తవ్వినప్పటికీ అప్పట్లో చెరువు తవ్వకం పై అనే ఆందోళన జరిగాయి. అప్పట్లో చెరువు కట్టలు కొంతమేర తొలగించగా మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెరువు చుట్టూ కట్టలు పోసిప శిష్టపరచి మత్స్య ఉత్పత్తుల పెంచేందుకు ఏర్పాటు చేయటంతో రైతాంగం అభ్యంతరం వ్యక్తం చేశారు. చింతలమడ, గాలిపర్రు, ఘంటసాల,దేవరకోట,బిరుదుగడ్డ ప్రాంతాల రైతులు చెరువు తవ్వకం నిర్వహణను వ్యతిరేకించి ఆందోళన చేపట్టడంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. చల్లపల్లి తాసిల్దార్ డి. వనజాక్షి డ్రైనేజీ ఈఈ కిరణ్ బాబు, డి ఈ బాబు నాయక్, ఏఈ చిరంజీవిల ఆధ్వర్యంలో ప్రోక్లైన్ జెసిబిలతో చెరువు కట్టలు తొలగింపు గురువారం ఉదయం చేపట్టారు. పోలీస్ బందోబస్తు మధ్య,రెవెన్యూ డ్రైనేజీ అధికారులు పనులను పర్యవేక్షించారు. సాయంత్ర వరకు చెరువు కట్టలు తొలగింపు ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఘంటసాల కష్ణమోహన్, విఆర్ఓలు తూము శ్రీనివాసరావు, ప్రతిమ, హెచ్ సి పాండు రంగారావు, రైతులు పాల్గొన్నారు.

ఉగాదిలోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : గృహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు ఉగాదిలోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పోతురాజు కోరారు. గురువారం ఆయన చల్లపల్లిలోని ఎన్టీఆర్ కాలనీలో పీఎంఆవాస్ యోజన 1.0 పథకం లబ్ధిదారులతో మాట్లాడి వారికి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు వివరించారు. ఉగాది పండుగ నాటికి రాష్ట్రంలో ఐదు లక్షల పక్కా గహాల నిర్మాణం పూర్తి కావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. దీంతోపాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) - ఎన్టీఆర్ పథకం ద్వారా గహాలు నిర్మించుకునే అర్హులైన పేదలు ఈ నెలాఖరులోపు తమ ఇంటి పట్టా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, అవసరమైన పత్రాలతో దరఖాస్తులను గ్రామ సచివాల యంలో సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఈఈ, ఇంచార్జి డీఈఈ ఎస్.వెం కటేశ్వరరావు, ఏఈ ధర్మేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్న వరం నియోజకవర్గం పరిధిలోని జాతీయ రహదారి - 65 (చెన్నై - కోల్కతా)పై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్‌కు వినతి పత్రం అందజేసి తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేకంగా బొమ్ములూరు టోల్గేట్ నుండి గన్నవరం ఆర్టీఓ చెక్ పోస్ట్ వరకు ఉన్న 33 కిలోమీటర్ల పొడవునా 2024లో 102, ఈ ఏడాది ఇప్పటివరకు 84 ప్రమాదాలు నమోదయ్యాయని ఆయన వివరించారు. వాహనాల అతివేగం, రహదారి నిర్మాణ లోపాలు ప్రధాన కారణాలుగా వివరించారు. ప్రమాదాలు తగ్గించడానికి బ్లాక్ స్పాట్ల వద్ద సూచిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు, కీలక స్థలాల్లో ఫ్లైఓవర్ల నిర్మాణం, పాఠశాలల సమీపంలో మూవింగ్ బారికేడ్లు, సర్వీస్ రోడ్ల ప్రవేశాల్లో క్యాట్స్ ఐలు, బ్లింకింగ్ లైట్ల ఏర్పాటు చేయాలని యార్లగడ్డ సూచించారు.



వినతిపత్రం అందిస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దేవస్థానంలో జరగనున్న భవానీ దీక్షా విరమణ మహోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు దిశగా ఎన్‌టిఆర్ జిల్లా యంత్రాంగం సన్నద్ధమైంది. ఈ క్రమంలో గురువారం ఉదయం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, నగర పోలీసు కమిషనర్ ఎస్‌వి.రాజాశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, జిల్లా పరిపాలనాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టారు. దుర్గగుడి పరిధిలోని వినాయకుడి ఆలయం నుండి రథం సెంటర్ వరకు, కనకదుర్గ నగర్ మీదుగా ఉన్న అన్ని ఘాట్లు, ప్రసాదం కౌంటర్లు, భక్తులు వేచి ఉండే హోల్డింగ్ పాయింట్లు మొదలైన కీలక ప్రదేశాలను అధికారులు బృందంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో దేవస్థానం ఇంజనీర్లు కోటేశ్వరరావు, రాంబాబుతో పాటు ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. దీక్షదారులు రద్దీని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన ప్రణాళికలను, యాత్రికులకు కల్పించాల్సిన సౌకర్యాల వివరాలను ఇంజనీర్లు ఆటోకాడ్ డ్రాయింగ్స్ ద్వారా అధికారులకు వివరించారు. భవానీ మాలదారులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : చిట్టినగర్ సొరంగంపై కొండ ప్రాంతంలో కొలువైన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవ స్థానంలో షష్ఠి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. జీర్ణా వస్థకు చేరిన స్వామి ఆలయాన్ని శ్రీ మీనాక్షి కన్స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ సుమారు రెండు లక్షల రూపాయలతో ఆధునిక హంగులతో కొత్త రూపం సంతరింపజేశారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీ వల్లి సుబ్రహ్మణ్య స్వామి వార్ల దేవస్థానంలో స్కంద షష్టి సందర్భంగా స్వామివార్ల కళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. హోమాలు, విశేష పూజలలో రమేష్ దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.



'డిజి - లక్ష్మీ' కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళలకు ఉపాధి కల్పిస్తూ వారిని ఆర్థికంగా తీర్చిదిద్దేందుకు ఏపి ప్రభుత్వం డిజి లక్ష్మీ కియోస్క్ కామన్ సర్వీస్ సెంటర్లు (సిఎస్‌సి) ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలో హెచ్‌బి కాలనీలో డిజి లక్ష్మి కియోస్క్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిజి లక్ష్మి అడిషనల్ మిషన్ డైరెక్టర్ కెఎన్ వెంకటేశ్వరరావు, పిఒ (యుసిడి) పి వెంకట నారాయణ, కార్పొరేటర్ చైతన్య రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలుడు అప్పగింత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: కొత్తపేట పరిధిలో ఓ బాలుడు అదృశ్యమైనట్లు స్థానికుల నుంచి కొత్తపేట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందింది. గురువారం స్థానిక పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఓ వివాహ కార్యక్రమానికి విచ్చేసిన షేక్ నాగుల్ మీరా దంపతుల కుమారుడు జాహీద్ తప్పిపోయినట్లు కొత్తపేట పోలీసులు సమాచారం అందుకున్నారు. కొత్తపేట ఎస్ఐ తమ సిబ్బందితో బృందాలుగా ఏర్పడి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. సకాలంలో చాకచక్యంగా వ్యవహరించడంతో గంటల వ్యవధిలోనే అదృశ్యమైన బాలుడిని కనుగొన్నారు. దింతో బాలుడు తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కి పిలిపించి వారికి బాలుడిని అప్పజెప్పారు.



ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : శీతాకాలం ప్రారంభమైందని, తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపించటం.. శరీర పునరుజ్జీవనానికి, మొత్తం ఆరోగ్యం మెరుగుపడటానికి తోడ్పడుతుందని ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ వై.మూర్తి అన్నారు. నగరంలోని ఓ హెూటల్‌లో పోషకాహారంలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాలు అధికంగా ఉండే పదార్థాలను తీసుకోవటం సమతుల్యత, శక్తిని పునరుద్ధరించడానికి ఒక సులభమైన మార్గమని అన్నారు. ఈ సీజన్ దినచర్యలో సరిగ్గా సరిపోయే రెండు వంటకాలు ఆల్మండ్ అండ్ స్ప్రౌట్స్ టిక్కీచాట్, రోస్టెడ్ గోబీ అండ్ ఆల్మండ్ సూప్ అని తెలిపారు.

14 నుంచి సివిల్స్‌కు ఉచిత శిక్షణ

- మంత్రి సవిత

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్న లక్ష్యంతో బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14వ తేదీ నుంచి ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ అందించనున్నట్లు రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడలోని గొల్లపూడి బిసి భవన్‌లో బిసి సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కోసం తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండో విడత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వంద మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా గొల్లపూడి బీసీ భవన్‌లో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకూ దరఖాస్తుల స్వీరించనున్నామని, ఏడో తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. 11న అర్హతా పరీక్ష ఉత్తీర్ణతా ఫలితాలు ప్రకటించి, 14వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అర్హతా పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 12న గొల్లపూడిలోని బీసీ భవన్‌లో రిపోర్టు చేయాలని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన బీసీ అభ్యర్థులు ఉచిత సివిల్స్ శిక్షణకు అర్హులని తెలిపారు. గతేడాది ఉచిత శిక్షణ పొందిన వారు కూడా మరోసారి ధరఖాస్తు చేసుకోవొచ్చని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టిలకూ అవకాశం : బిసి స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణకు బీసీ అభ్యర్థులతో పాటు ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకూ అవకాశమిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. 100 సీట్లలో బిసిలకు 66 సీట్లు, ఎస్సీలకు 20, ఎస్టీలకు 14 సీట్లు కేటాయిస్తున్నామన్నారు. మహిళలకు 34 శాతం రిజర్వేషన్లు అమలుచేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అడిషనల్ డైరెక్టర్ రామచంద్రరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్వచ్ఛభారత్'

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఎన్ఎస్ఎస్ మెగా మెడికల్ క్యాంపులో భాగంగా బుధ, గురువారం కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 3 విభాగాల ఆధ్వర్యంలో పి.నైనవరం, అంబాపురం గ్రామాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. రెండు గ్రామాల్లో 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పారిశుధ్య కార్మికులతో సమన్వయం చేసుకుని, రహదారుల్లోని చెత్తను శుభ్రం చేశారు. స్థానికులను కలిసి పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించి, కరపత్రాలు పంచారు. ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.శాంతిబాబు, డి.పవన్ కుమార్, పి.గౌతమీదేవి, నైనవరం పంచాయతీ ప్రెసిడెంట్ బి.సోమయ్య, సెక్రటరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అతిసార కేసులు లేవు

- డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : యుపిహెచ్‌సి చిట్టినగర్-05 పరిధిలోని ఓల్డ్ ఆర్ఆర్‌పేటలో గురువారం ఓ అనుమానిత డయేరియా కేసు నమోదు కావడంతో డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.సుహాసిని.. వైద్య అధికారులు, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. 26 ఏళ్ల మహిళ స్వల్ప లక్షణాలతో ఉండి చికిత్స అవసరం లేకుండానే కోలుకుంది. అయినా 14 వైద్య బృందాల ద్వారా 1,234 ఇళ్లను, 3,745 జనాభాను పరీక్షిస్తూ ఇంటింటి సర్వే నిర్వహించినా ఎక్కడా ఎలాంటి ఏడీడీ కేసులు కనిపించలేదు. వైద్య బందాలు అన్ని ఇళ్లకు ఓఆర్ఎస్, జింక్ పంపిణీ చేశాయి. సురక్షిత తాగునీటి కోసం ట్యాంకర్లు, బబుల్ క్యాన్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. నీటి నమూనాలను ప్రయోగశాలకు పంపించారు. రోజువారీ సర్వే, శానిటేషన్ పర్యవేక్షణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి అవుట్‌బ్రేక్, ఆందోళనకర పరిస్థితి లేదు. అయినా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

అంతరిక్ష విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అంతరిక్షంలో దాగి ఉన్న ఎన్నో అద్భుతాలను తెలుసుకునే జిజ్ఞాస పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో పెంపొందించేందుకు అధ్యాపక బృందం కృషి చేయాలని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.నాగేశ్వరరావు అన్నారు. నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) నిర్వహిస్తున్న అంతరిక్ష గృహ నిర్మాణ పోటీ (స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్)లో పాల్గొంటున్న సత్యనారాయణపురం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్ష విజ్ఞానంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా అంతరిక్ష విజ్ఞానం అందిపుచ్చుకోవడం అసాధ్యం కాదన్నారు. అంతరిక్షంపై మానవులు నివసించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భారతీయులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. అంతరిక్ష పరిజ్ఞానంలో అగ్రగాములుగా ఎదిగి మన దేశాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకు విద్యార్థిని, విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. విక్రమ్ సారాభాయ్ వంటి అత్యున్నత శాస్త్రవేత్తలను అందించిన మన దేశం మరింతమంది అంతర్జాతీయ స్థాయి అంతరిక్ష శాస్త్రజ్ఞులకు కేంద్రంగా మారాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ముదిగొండ పద్మజారాణి మాట్లాడుతూ అంతరిక్ష శాస్త్రం గురించి పూర్తిగా తెలుసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలతో పాటు దేశం గర్వించగలిగే స్థాయిలో పాఠశాల విద్యార్థులు పేరు ప్రతిష్టలు సంపాదించాలన్నారు. ఈ.జీ.ఎం.మురళీకృష్ణ, ఆర్.ఐ.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఇంపాక్ట్‌తో వాల్‌మార్ట్ ఎంఒయు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వాల్‌మార్ట్ వృద్ధి ద్వారా రాబోయే మూడు సంవత్సరాలలో ఉచిత శిక్షణ, వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వంతో రాష్ట్ర ఎంఎస్ఎంఇ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి పరిశ్రమల శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాన్సన్ తెలిపారు. నగరంలోని వాల్‌మార్ట్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా యువతకు వివిధ అంశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సు నిర్ణయం మేరకు తాజాగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా మాస్టర్‌క్లాస్‌లు, వర్క్‌షాప్‌లను నిర్వహించనుందని, ఫ్లిప్‌కార్ట్, వాల్‌మార్ట్ మార్కెట్‌ప్లేస్ వంటి దేశీయ మరియు అంతర్జాతీయ ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌లలోకి ఎంఎస్ఎంఈలు చేరటానికి, తమ వ్యవస్థలను ఆధునీకరించడానికి, వ్యాప్తి చెందటానికి, విస్తరించడానికి అవసరమైన సాధనాలతో వాటిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గొర్తి సత్యవతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత గొర్తి శ్రీనివాస చక్రవర్తి జన్మదిన వేడుకలను గురు నానక్ కాలనీలోని ఎంపి కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎంపి కేశినేని శివనాథ (చిన్ని) ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి శ్రీనివాస చక్రవర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గొర్తి సత్యవతి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో శ్రీనివాస చక్రవర్తి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి తన వంతు వృషి చేయడం అభినందనీయమని ఎంపి కేశినేని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే బోండా ఉమా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బోండా ఉమా కేక్ కట్ చేసి శ్రీనివాస చక్రవర్తికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు.

మరుపిళ్ల చిట్టి జయంతి వేడుకలు



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్వాతంత్ర్య సమరయోధులు మాజీ ఎమ్మెల్యే మరుపిల్ల చిట్టి 128వ జయంతి కార్యక్రమాలు పాతబస్తీలో వాడవాడలా ఘనంగా జరిగాయి. వన్‌టౌన్ బాలాజీ స్వీట్ షాప్ వద్ద చిట్టి విగ్రహానికి పలువురు జనసేన కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మరుపళ్ళ చిట్టి కార్మిక నాయకునిగా, పాతబస్తీ శాసనసభ్యునిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీ రావు, 44, 48వ డివిజన్ కూటమి నాయకులు మైలవరం దుర్గారావు, పాల్గొన్నారు.

47వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు నాగోతి రామారావు ఆధ్వర్యంలో మరుపిళ్ళ.అప్పల నరసయ్య పాత్రుడు (చిట్టి) జయంతిని నిర్వహించారు. చిట్టినగర్‌లోని సర్దార్ మరుపిళ్ళ చిట్టి పార్కులో ఆయన విగ్రహానికి కూటమి నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత గుర్రం కొండ, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లు సుకాసి కిరణ్, బెవర సాయిసుధాకర్, బిజెపినేత కొరగంజి భాస్కర్, 46 , 48వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పొతినేడీ లోకేష్, బెవర జోగేష్ తదితరులు పాల్గొన్నారు. చిట్టినగర్ జంక్షన్‌లో గల మరుపిళ్ల చిట్టి కాంస్య విగ్రహానికి మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, వైసిపి గుంటూరు పార్లమెంటు ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్, మరుపిళ్ల చిట్టి అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పరిశీలకులు సంజయ్‌దత్

కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు : ఎఐసిసి కార్యదర్శి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఏఐసిసి కార్యదర్శి, పార్టీ పరిశీలకులు సంజయ్ దత్ పేర్కొన్నారు. గురువారం సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం పట్టాభి భవనంలో ఏఐసీసీ సెక్రటరీ కో-ఇంఛార్జ్ ఆఫ్ మహారాష్ట్ర ప్రతినిధి సంజయ్ దత్, అబ్జర్వర్స్ మాజీ ఎమ్మెల్యే ఎలిజా శ్రీపతి ప్రకాశం, అర్షద్ లను పెడన ఇంచార్జ్, రాష్ట్ర ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు శొంఠి నాగరాజు సత్కరించి స్వాగతం పలికారు. తరువాత జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏడు నియోజకవర్గాల కోఆర్డినేటర్లతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ దత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలపడే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు, అభిప్రాయాలు స్వేచ్ఛగా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కష్ణా జిల్లా ఏడు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు, ఆర్గనైజేషన్ చైర్మన్‌లు, మాజీ డీసీసీ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు, మాజీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు ఆర్‌ఎస్‌కె కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా వేకనూరులో దాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం రైతులకు టార్పపలిన్ పట్టాలు పంపిణీ చేశారు. రైతులు వినియోగించుకొని మళ్లీ అధికారులకు అప్పజెప్పాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఏడిఏ జయప్రద, అవనిగడ్డ పిఎసిఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, వ్యవసాయ శాఖ మండల అధికారి శుభహారిక పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న చైర్‌పర్సన్, సభ్యులు

జగన్నాథ స్వామి దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలో చారిత్రక దేవాలయంగా పేరొందిన జగన్నాథ స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు విశేషంగా కృషి చేస్తామని నూతన చైర్ పర్సన్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన గంపల దుర్గభవాని పేర్కొ న్నారు. ఆలయ కార్య నిర్వహణ కార్యదర్శి సభ్యులచే గురువారం ప్రమాణం చేయించారు. గంపల దుర్గా భవాని చైర్మన్‌గా, సభ్యులుగా దేవగుప్తాపు సత్యవాణి, అడపాల సత్యకుమారి, కూతాడి జయలక్ష్మి , బట్రాజు వెంకట మహాలక్ష్మి,ముత్యాలపల్లి సత్యనారాయణ, కాజా ఫణీంద్ర, బత్తిన అగస్తేశ్వరరావు, తంగిరాల మిధున్ వ్యాస్, బందావన సుధీర్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సభకు మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మచిలీపట్నం జగన్నాధపురం లో కొలువై ఉన్న జగన్నాథ స్వామి దేవస్థానానికి 600 సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు. దేవాలయాల విశిష్టతను పెంచాలని చైర్మన్, సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ, కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి, ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ, నాగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ లంకిశెట్టి నీరజ, జోడుగుడుల దేవస్థాన చైర్మన్ దేవనూరి వీరబాబు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు తక్షణమే అనుమతులు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ యువతకు పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు కృష్ణాజిల్లా అనువైన ప్రాంతమన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో తక్షణ అనుమతులు మంజూరు చేస్తామన్నారు. పరిశ్రమలు పెట్టిన వారికి వివిధ ప్రభుత్వ రాయితీలు కల్పిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకుల వద్ద పెండింగ్ లో ఉన్న పీఎం విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ (పిఎంఈజీపి) పథకాల దరఖాస్తులను తక్షణం పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని చెబుతూ, అదేవిధంగా యూనిట్లు కూడా గ్రౌండ్ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమలకు సంబంధించి 26 యూనిట్లకు దాదాపు రూ.4.30 కోట్లు రాయితీలు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, మార్కెటింగ్ శాఖ ఏడి ఎల్ నిత్యానంద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా పంచాయతీ, డి ఆర్ డి ఏ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ


మాట్లాడుతున్న జెసి నవీన్‌కుమార్

ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టొద్దు : జెసి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ధాన్యం కొనుగోళ్లు, మద్దతు ధర, తేమశాతంకు సంబంధించి రైతులను ఏవిధమైన ఇబ్బందులకు గురిచేయవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్ మిల్లర్లుకు సూచించారు. ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ మండలాల పరిధిలో రైస్ మిల్లర్లతో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం సమావేశం నిర్వహించి ధాన్యం సేకరణకు సంబందించి పలు అంశాలపై సూచనలు చేశారు. మిల్లుల వద్ద ధాన్యం తేమశాతం, దిగమతి, గోనెసంచుల లభ్యతపై మాట్లాడారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం తీసుకోవాలన్నారు. పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, పక్వానికి రాని ధాన్యం కోయించి రైతులు తొందదరపడవద్దని విజ్ఞప్తిచేశారు. ఆర్డీఓ బిఎస్ హేలా షారోన్, సివిల్ సప్లైస్ డీఎం టి.శివరామ ప్రసాద్, తహసీల్దార్లు, సివిల్ సప్లైస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో రికార్డుల పరిశీలన

ఉయ్యూరు ఆర్డీఓ కార్యాలయంలో రికార్డులు జిల్లా జాయింట్ కలక్టర్ ఎం.నవీన్ కుమార్ గురువారం పరిశీలించారు. రికార్డుల నెలవారీ నివేదికలు, సర్వేల పురోగతి, డిస్పాచ్ రికార్డులు, ట్రెజరీబిల్లు రిజిష్టస్టర్, టూర్ ప్రోగ్రామ్ రిజిష్టర్ పరిశీలించారు.

రోగులకు సిఎంఆర్‌ఎఫ్ వరం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-ఉంగుటూరు - (గన్నవరం) : వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రోగుల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 37 మంది రోగులకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా రోగులకు, వారి కుటుంబ సభ్యులకు గన్నవరంలోని పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం, బాపులపాడు మండల పార్టీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయాల రాజేశ్వరరావు, గన్నవరం వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు మండలంలోని గండ్రం గ్రామానికి చెందిన గుడివాడ అనుమ కుమారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ 4,28,785 రూపాయల చెక్ ను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ గురువారం అందజేశారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం ఘంటసాల మండలం పాప వినాశనం గ్రామానికి చెందిన కూటమి నాయకులు అవనిగడ్డ రాజీవ్ సెంటర్లోని వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎంపిటిసి సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), గ్రామ ప్రముఖులు కొంపటి చిట్టిబాబు, గ్రామ పార్టీ నాయకులు సుంకర వీరయ్య చౌదరి, టిసి అధ్యక్షులు బోయన నాగేంద్రరావు, ఈడుపుగంటి కష్ణ ప్రసాద్, డొక్కు భీమరాజు పాల్గొన్నారు.

విద్యార్థిని పల్లవికి పలువురు అభినందనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న డి. పల్లవి అమరావతిలో జరిగిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం నుంచి పాల్గొని అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించింది. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా పల్లవిని ఎంపిక చేయగా క్రీడల అంశంపై మాక్ అసెంబ్లీలో సప్లమెంటరీ ప్రశ్న అడగడంతో క్రీడాభివద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం ఏ విధంగా ఉపయోగప డుతున్నాయో మంత్రి సమాధానం ఇవ్వాలని కోరారు. అనంతరం రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఫోటో దిగి అభినందనలు అందుకుంది. మాక్ అసెంబ్లీలో చక్కగా వివరించిన విద్యార్థిని పల్లవిని ప్రిన్సిపాల్ కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయుల బృందం గురువారం అభినందించారు



ఎడ్లలంకలో కాజ్‌వే నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణానది వరదల కారణంగా కొట్టుకు పోయిన ఎడ్లలంక కాజ్వే నిర్మాణానికి టిడిపి నాయకులు బొబ్బా గోవర్ధన్ నిధులు సమకూర్చారు. దారి లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎడ్లలంక వాసుల ఇబ్బందులు తొలగించేందుకు ఇదే ప్రాంతానికి చెందిన గోవర్ధన్ ముందుకు వచ్చారు. కాజ్వే కొట్టుకుపోవడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే మహిళలు నదిలో దిగి వెళ్లాల్సి వస్తుందని, పోటు సమయంలో మహిళలు నది దాటేందుకు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని గ్రామస్తులు, అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి కార్యాలయానికి వచ్చి గోవర్ధనకు తెలిపారు. తన స్వగ్రామమైన ఎడ్లలంక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న గోవర్ధన్ కొట్టుకుపోయిన కాజ్వేను తాను పునరుద్ధరణ చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. దీంతో గురువారం కాజ్వే పునరుద్ధరణ పనులు టిడిపి నేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, పర్చూ రీ. దుర్గాప్రసాద్, అడపా శ్రీనివాసరావు, కొల్లూరి వాసు, మోదుమూడి మాధవరావు, పీత వెంకటేశ్వరరావు, పాలెపు వెంకటేశ్వరరావు, మునిపల్లి. చంద్రశేఖర రావు, మునిపల్లి చంటి, పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి



ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు, ఎన్‌ఎంఎంఎస్ విద్యార్థులకు ఒక్కరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు గురువారం ఉయ్యూరు బాలోత్సవం, జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కేవ విశ్వమోహన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి ఉన్నత మైన స్థానంలో ఉండాలని కోరారు. చదువుతోనే పేదరికం పోతుందని, విద్యతో సమాజం అభివద్ధి చెందుతుంద్నుఅ్నరు. హై స్కూల్ హెచ్‌ఎం టి.నాగేశ్వరరావు, ఎంఈఓ వన్ విద్యాసాగర్, ఎంఈఓ సుధారాణి, జన విజ్ఞాన వేదిక నాయకులు కే శివ నాగేంద్రం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం శివారు పశుభోట్ల పాలెంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశు గణాభివద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మొత్తం 68 పశువులకు గాను 50 పశువులలో గర్భధారణకు సంబంధించిన చికిత్సలను నిర్వహించగా మిగిలిన పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించారు. ఎంపీ బాలచౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా పశువర్ధక శాఖ డైరెక్టర్ ఎన్ సి హెచ్ నరసింహులు, డివిజన్ ఉపసంచారకులు డాక్టర్ సి శ్రీనివాస్, విజయ మిల్క్ యూనియన్ డైరెక్టర్, రైతులు అధికారులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా గుడివాడ ఎన్‌జివోస్ ఎన్నికలు

ప్రజాశక్తి-గుడివాడ : ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ తాలూకా యూనిట్ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. అసోసియేషన్ జిల్లా నాయకులు షేక్ ఫరీద్‌భాష ఎన్నికల అధికారిగా వ్యవహరించగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లి కృష్ణ ఎన్నికలను పర్యవేక్షించారు. గుడివాడ ఎన్జీవో హోంలో జరిగిన ఎన్నికల నిర్ణీత సమయానికి అన్ని పోస్టులకు కెపి రావు, రాజేంద్రప్రసాద్ ప్యానల్ మాత్రమే నామినేషన్లు వేశారు. ఇతర నామినేషన్ లేకపోవడంతో వారి ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఫరీద్ భాషా, ఉల్లి కృష్ణ ప్రకటించారు. అసోసియేషన్ గుడివాడ తాలూకా యూని ఉపాధ్యక్షులుగా కంచర్ల మహేష్, తాడి పాపయ్య, విక్టర్ బాబు, జాయింట్ సెక్రెటరీలుగా నిర్మల, విద్యావతి, మనోజ్, వెంకటాద్రి, రమేష్ ఎన్నికైయ్యారు.

గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-చందర్లపాడు: మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిదని చందర్లపాడు మాజీ జడ్పీటీసీ, కోనాయపాలెం పిఎసిఎస్ బ్యాంక్ ఛైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, గ్రామ సర్పంచ్ మార్కపూడి వెంకట్రావమ్మ పేర్కొన్నారు. కోనాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్త బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను గురువారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తే, పొట్టి శ్రీరాములు తెలుగుజాతి కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్త కామేశ్వరరావు, కొత్త చంద్రమౌళి, కొత్త సుభాష్ చంద్రబోస్, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-మైలవరం : ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి డిఎ ఫుట్‌బాల్ లింక్ పోటీలు స్థానిక లక్కిరెడ్డి అనిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. గురువారం జరిగిన పోటీల్లో కొల్లేరు ఎఫ్‌సి వంశధార ఎఫ్‌సిపై 4-1 గోల్స్ ఆధిక్యంతో గెలుపొందింది. పెన్నా ఎఫ్‌సి కోరమాండల్ ఎఫ్‌సిపై 3-0, తుంగభద్ర ఎఫ్సి నల్లమల్ల ఎఫ్‌సిపై 4-2 గోల్స్ ఆధిక్యంతో గెలిచింది. గోదావరి ఎఫ్‌సి కొల్లేరు ఎఫ్‌సి మధ్య జరిగిన మ్యాచ్ డ్రాతో ముగిసింది. ఏపి ఫుట్‌బాల్ అసోసియేషన్ తరపున శేషగిరిరావు, బి చక్రవర్తి, పవన్ కుమార్, పండరి శ్రీనివాసులు ఈ పోటీలను పర్యవేక్షించారు. ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ డైరెక్టర్ పర్వతనేని సుభాష్ బాబు, ఘాట్ ఏరియా లీడర్ ఎం.ఉపేంద్ర, ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ జి రవీంద్ర రానా పాల్గొన్నారు.

డీమర్స్ అసోసియేషన్‌కు స్విమ్మింగ్ పూల్ నిర్వహణ బాధ్యతలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ మెయింటెయిన్స్‌ను డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు ఒప్పంద పత్రాన్ని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కమిషనర్ డి కృష్ణరావుల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నుండి అసోసియేషన్ ప్రతినిధులకు గురువారం అందజేశారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర క్రీడా పోటీల్లో పాల్గొని ఢిల్లీలో నిర్వహించబడే నేషనల్ ఈత పోటీలకు అర్హత సాధించిన మహిళ ఉపాధ్యాయినులు జంపాని శారద, ఏండ్ర వెంకట రమణమ్మలను అభినందించారు.



ఉచిత వృద్ధాశ్రమం ఏర్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని విద్యానగర్‌లో గల కృష్ణా వికాస్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షురాలు కోటా సమాధానం తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ...వృద్ధులు కుటుంబానికి భారం కాకూడదని, వృద్ధుల శ్రేయస్సు, సేవ కోసం ఉచితంగా ఈ ఆశ్రమాన్ని నెలకొల్పినట్లు చెప్పారు. దాతలు ముందుకొచ్చి కృష్ణా వికాస్ మహిళా సంక్షేమ సంఘానికి మరింత ప్రోత్సాహం అందిస్తే ఎక్కువ మందికి సేవలందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. వృద్ధాశ్రమాని దాతలు సంప్రదించాలంటే సెల్ 9177824732, 6301363306 లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. సమావేశంలో కృష్ణా వికాస్ మహిళా సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బొడ్డు మణి, కార్యదర్శి మాదుగుల సునీత, సహాయకార్యదర్శి కొమ్ము దమయంతి, పాల్గొన్నారు.



బూడిద కాలుష్యాన్ని ప్రజా సమస్యగా గుర్తించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: గత కొన్ని రోజులుగా బూడిద రవాణా లేకపోవడంతో బూడిద ప్రభావిత గ్రామాలు ప్రశాంతంగా కాలుష్యం లేని వాతావరణాన్ని ఆస్వాదించారు. మళ్లీ బూడిద రవాణా మొదలవడంతో బూడిద కాలుష్య భూతం పడగ విప్పింది. ఎప్పటికప్పుడు అది చేస్తాం, ఇది చేస్తామని విటిపిఎస్ అధికారుల హామీలు కార్యరూపానికి నోచుకోవడం లేదు. గురువారం రాత్రి పశ్చిమ ఇబ్రహీంపట్నం నేషనల్ హైవే మీద బూడిద లారీ నిలిపివేసి కుప్పలు తెప్పలుగా బూడిదను పోసిన విషయం తెలిపేందుకు విటిపిఎస్ అధికారులను, బూడిద రవాణా కాంట్రాక్టర్‌ను సంప్రదించే ప్రయత్నం చేస్తే కనీసం అందుబాటులో రాలేదు. దీంతో మరో మార్గం లేక ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డు వద్ద బూడిద రవాణాను స్థానికులు అడ్డుకున్నారు. బూడిద రవాణాలో నిబంధనలు పాటించాలని, లేకపోతే రవాణా సాగనివ్వమని స్థానిక ప్రజలు తేల్చి చెప్పారు. బూడిద కాలుష్యాన్ని భరించే ఓపిక తమకు లేదని, తమ ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బూడిద రవాణాతో కోట్లు గడిస్తున్న కాంట్రాక్టర్ నిబంధనలు పాటించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డు వద్ద ధర్నా నిర్వహించడంతో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం మహేష్ మద్దతు తెలిపారు. తక్షణమే విటిపియస్ యాజమాన్యం, రిఫెక్స్ కంపెనీ ప్రజలకు తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విటిపియస్ బూడిద కాలుష్యాన్ని ప్రజా సమస్యగా గుర్తించి ప్రభుత్వం నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, పవర్ మినిస్టర్ రవి కుమార్ తక్షణమే స్పందించి బూడిద నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి ఫణి, నాయకులు గాంధీ, ప్రజలు పాల్గొన్నారు.



5 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అనుమానిత వ్యక్తి నుండి సుమారు 5 కేజీల గంజాయిని ఇబ్రహీంపట్నం పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం ఎస్సై విజయ లక్ష్మీ తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నంలోని స్వర్ణ సినిమా హాల్‌కు వెళ్లు రోడ్డులో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు స్కూటీపై వస్తూ వారిలో ఇద్దరు పోలీసులను చూసి పారిపారిపోయారు. మిగిలిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి నిషేధిత గంజాయితోపాటు, దొంగలించిన స్కూటిని సీజ్ చేశారు. పారిపోయిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

29న జాబ్ మేళా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ నెల 29న మెప్మా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నిపుణ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట రత్నం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో వివిధ రకాల కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. జాబ్ మేళాకు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, బీటెక్, ఎంటెక్, గ్రాడ్యుయేట్లు, పీజీ అండ్ ఫార్మా, నర్సింగ్ విద్యార్థులు హాజరు కావచ్చునన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7901610174, 9154818200 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతమైందని మైలవరం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు కుంచం జయరాజు వెల్లడించారు. గురువారం ఇబ్రహీంపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కోటి సంతకాల సేకరణకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ఇప్పటికే మైలవరం నియోజకవర్గం 80 శాతం సంతకాల సేకరణ పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరి, బిసి సెల్ సెక్రటరీ బత్తుల రాజేష్, నాయకులు మేడూరి నాగభూషణం, పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం పెద్దవరం గ్రామంలో గురువారం డిఎంఎఫ్ గ్రాంట్ ద్వారా రూ.40 లక్షల నిధులతో నిర్మించనున్న ఎస్‌సి కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రక్స్ బయోటెక్ ఎండి రవిచంద్ర, టిడిపి నాయకులు ఇంటూరు సీతయ్య, సొసైటీ ఛైర్మన్ హనుమంతరావు, పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి గురువారం హైదరాబాద్‌కు చెందిన నల్లపనేని పూర్ణచంద్రశేఖర్, లలిత రూ.10,116 విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలు అందజేసినట్లు ఆలయ ఛైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, కార్యనిర్వహణాధికారి కె.సాంబశివరావు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం పెద్ద హరిజనవాడకు చెందిన ఓలేటి వెంకటేశ్వరరావు గురువారం అకాల మరణం చెందారు. మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ వెంకటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి దూరు బాలకృష్ణ, నూతక్కి సతీష్, బుద్ధి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలోని తొమ్మిదవ వార్డులో శానిటేషన్, వీధిలైట్ల మరమ్మత్తు పనులను నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి గురువారం పరిశీలించారు. అనంతరం స్థానికుల ద్వారా నందిగామ హైవే పై వీధిలైట్లు సమస్య వలన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుసుకున్న మున్సిపల్ ఛైర్ పర్సన్ తక్షణమే స్పందించి నూతనంగా మూడు నూతన లైట్లు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి , కపారావు , విజయమ్మ , ఇరిగేషన్ కార్యదర్శి యోగేంద్ర, పాల్గొన్నారు .



కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు, ఏఐసిసి పరిశీలకులు నీరజ్ డాంగి తెలిపారు. గురువారం తిరువూరు వచ్చిన ఆయన పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ భవనంలో గురువారం సమావేశం నిర్వహించారు. పార్టీ ఆదేశించిన సంస్థ సృష్టి కార్యక్రమంపై చర్చించారు. ఈ సందర్భంగా డాంగి విలేకరులతో మాట్లాడుతూ కొత్త అధ్యక్షులను ప్రకటించి జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కమిటీలో మార్పులు చేయాలని భావిస్తున్నామన్నారు. ఈ మార్పులను కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రాజీవ్ రతన్, మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

18న ఏపి ఎన్‌జిఒ అసోసియేషన్ నందిగామ యూనిట్ ఎన్నికలు

ప్రజాశక్తి- నందిగామ : ఏపిఎన్‌జిఒస్ అసోసియేషన్ నందిగామ తాలుక యూనిట్ ఎన్నికలు డిసెంబర్ 18న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి వి.నాగార్జున రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 11న నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 16 పోస్టులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా డిసెంబర్ 7న ఓటర్ల తుది జాబితా విడుదల చేయటం జరుగుతుందన్నారు. డిసెంబర్ 11న నామినేషన్ పత్రాలు స్వీకరిస్తామని, అదే రోజు నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ.300 నామినేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా విజయవాడ నగర అసోసియేట్ ప్రెసిడెంట్ పి.రాజశేఖర్ , పశ్చిమ కృష్ణా సహ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరావు వ్యవహరిస్తారని తెలిపారు.




నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన జనసేన నేతలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌గా నియమితులైన వెంకటరత్నంను జనసేన నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్రా ప్రచార కమిటీ సభ్యుడు యర్రంశెట్టి నాని, అశోక్ బాబీ, రాగాల నాని, యర్రంశెట్టి సాయి, బొమ్మల రమేష్, కమల్ వెంకటేశ్వరావు, కష్ణ పాల్గొన్నారు.

800 మంది రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మండలంలోని గుమ్మడిదూరు గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు ఎనిమిది వందల మంది రోగులకు పరీక్షించి కొంతమందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ కట్ట వెంకట నరసింహారావు తెలుగుదేశం ప్రముఖుడు పోలంపల్లి మునీటి ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ యార్లగడ్డ విశ్వనాథం కంచేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
శుక్రవారం 28 నవంబరు 2025



భవానీకృష్ణకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

భవానీకృష్ణకు అభినందనలు

ప్రజాశక్తి-పామర్రు : మచిలీపట్నంలోని జగన్నాథ స్వామి దేవస్థానం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గంపల భవానీకృష్ణను పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అంబటి రాజ్యలక్ష్మి, పామూరు మండల జనసేన అధ్యక్షుడు గుంప గంగాధర్, రాపర్ల ఎంపీటీసీ సభ్యుడు కోనపరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



రైతు సేవా కేంద్రంలో రికార్డులు పరిశీలీస్తున్న దృశ్యం

ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దు : ఎడి

ప్రజాశక్తి-పమిడిముక్కల : ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధర ప్రకారమే కొనుగోలు చేస్తున్నట్లు గన్నవరం వ్యవసాయశాఖ ఎడి సునీల్ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని గురజాడ గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు వరి పంట కోసే ముందు రైతు సేవా కేంద్రంలో తెలియపరచాలన్నారు. రైతులకు నష్టం లేకుండా మధ్యలో దళారీలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. మండలంలోని మంటాడ, తాడంకి, లంకపల్లి తదితర అన్ని రైతు సేవ కేంద్రాల్లో పంట నమోదు చేసుకోవాలన్నారు.వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-గుడివాడ : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణను వైకాపా నాయకులు సేకరించారు. గురువారం స్థానిక ముబారక్ సెంటర్లో కోటి సంతకాల సేకరణను వైసిపి పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, కష్ణాజిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం (అబు), ఎస్.కె అలీసాహెబ్(బాజీ) ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో షమ్ము, భాష, చుండూరి శేఖర్, రమణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత : ఎంపి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీ వల్లభనేని బాలసౌరి పేర్కొన్నారు. 4 వేల కోట్ల ఎనర్జీఎస్ నిధులతో గ్రామాల్లో రహదారులు అభివృద్ధి పరిచామని, గ్రామాల కనెక్టివిటీ రహదారుల నిర్మాణానికి 2వేల కోట్ల నిధులు బడ్జెట్లో మంజూరు కానున్నట్లు ఆయన చెప్పారు. గుడ్లవల్లేరు మండలంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి గురువారం విస్తతంగా పర్యటించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలతో కలిసి ఆయన పలు అభివద్ధి పనులను ప్రారంభించారు. తొలుత మండలంలోని పశు బోట్లవానిపాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. పాడి రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, డి వార్మిషన్ మందులు పంపిణీ చేశారు. అనంతరం వెనుతురుమిల్లి గ్రామంలో ఎనర్జీఎస్ విధులు రూ.16.09 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు,రూ. ఐదు లక్షల నిధులతో ఏర్పాటు



చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్, దేశాయిపేట గ్రామంలో రూ.16 లక్షల ఎనర్జీఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత రహదారులను ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము, సర్పంచ్ కొప్పినేని శేషవేణి, ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర స్థాయి సైక్వి మార్షల్ ఆర్ట్స్‌లో సత్తా చాటిన గాంధీ క్షేత్రం ఈశ్వర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులకు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అభినందనలు తెలిపారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్రస్థాయి 8వ స్కై ఛాంపియన్షిప్ పోటీలలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించిన బాల, బాలికలను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మరక్షణ విద్య అంశాలలో బాల, బాలికల ప్రతిభ అద్వియమన్నారు. ఈ సందర్భంగా గాంధీ క్షేత్రం



ఈశ్వర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు ఈశ్వర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ నంద్యాల ఎన్టీఆర్ షాదికానాలో రాష్ట్రస్థాయి 8వ స్కై ఛాంపియన్ షిప్ పోటీలు జరిగినట్లు తెలిపారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 400 మంది విద్యార్థులు వివిధ కేటగిరీలతో పాల్గొన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కష్ణాజిల్లా స్కై మార్షల్ ఆర్ట్స్ సెక్రటరీ పి. విశ్వ, పేరెంట్స్ పాల్గొన్నారు.

పలుచోట్ల 'రైతన్నా...మీకోసం'

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కంచకోడూరు గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'రైతన్నా నీకోసం' కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, ఏపీ ఆర్టీసీ చైర్మన్, కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల ఇళ్ల వద్దకువెళ్ళి వ్యవసాయంలో రాబడికి తీసుకోవాల్సిన చర్యలు రూపొందించి, పంచసూత్రాల రూపంలో రైతుకు తెలియచేస్తూ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ పోతన స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, మాజీ ఎంపీపీ కాస గాని శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఏవో శివరామకష్ణ,ఎన్ ఏ బేగ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : పెనమలూరు నియోజకవర్గం తాడిగడప గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్నా నీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అంతర పంటలయిన అరటి, బీర మొదలగు పంట దిగుబడులను పొలంలో పరిశీలించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : గుడ్లవల్లేరు మండలంలో ఎమ్మెల్యే రాము గురువారం 'రైతన్న – మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. గుడ్లవల్లేరు, పశు బోట్లవానిపాలెం, వెనుతురుమిల్లి, పరిసర గ్రామాల్లో పర్యటించిన రాము పర్యటించారు. రోడ్ల వెంబడి దాన్యపు రాశులను అరబెడుతున్న రైతులు, రైస్ మిల్లుల వద్ద ధాన్యం విక్రయిస్తున్న రైతాంగంతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు మధ్యవర్తుల ద్వారా రైస్ మిల్లులకు ధాన్యం విక్రయించడాన్ని గుర్తించిన ఎమ్మెల్యే వారితో మాట్లాడారు. **ప్రజాశక్తి-పామర్రు** : రానున్న రోజుల్లో రైతులను రాజులుగా చేసేందుకు కూటమి ప్రభుత్వం ఐదు సూత్రాల కార్యక్రమాన్ని చేపట్టిందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. గురువారం మండల పరిధిలోని రాపర్ల గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఘంటసాల ప్రధాన శాస్త్రవేత్త కే గోపాలస్వామి ఏడిఏ కే స్వర్ణలత ఏవో శివ నాగరాణి పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : బాల్య వివాహాలు సాంఘిక దురాచారమని, బాలికల విద్య, ఆరోగ్యం, రక్షణ, అభివృద్ధికి ఆటంకాలే కాక చట్ట రీత్యా నేరమని ఉయ్యూరు రూరల్ ఎస్సై కె.సురేష్‌బాబు అన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలవల్ల దుష్ఫలితాలు, చట్టరీత్యా చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే కాటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిరావు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం చేసేవారు శిక్షకుగురవుతారని అన్నారు. ఎంఈఓ సుధారాణి, సీడీపీ సూపర్వైజర్ బేబీసరోజిని, హెచ్‌ఎం శ్రీధర్, ఎంపీటీసీ తో ట శ్రీలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులతో బాల్యవివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయిం చారు. **ప్రజాశక్తి-కోడూరు** : కోడూరు శివారు స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాలలో బాల్ వివాహ ముక్త్ భారత్‌పై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల జరుగు నష్టాల గురించి వివరించి విద్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ ఉషారాణి, కోడూరు ఎస్సై చాణక్య, సిహెచ్ స్వాతి, భవాని, పాఠశాల హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు,మహిళ పోలీసులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : వాసవ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కళాశాల బాలికల గృహంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్త ప్రేమలత, ఇన్చార్జి హెచ్‌ఎం పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మొవ్వ** : మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కూచిపూడి ఎస్సై పి శిరీష ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పసుపులేటి కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : బాల్య వివాహాలు అనేవి ఒక సాంఘిక దురా చారం అని పామర్రు సబ్ ఇన్స్పెక్టర్ వి రాజేంద్రప్రసాద్ అన్నారు. బాల్య వివాహాల పై



అవనిగడ్డలో...

స్థానిక కంచర్ల రామారావు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్ శివయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి:** బాల్య వివాహాలను నిరోధించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని చల్లపల్లి ఎంపీడీవో ఆనంద కుమారి, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి అన్నారు. వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో చల్లపల్లి గురుకుల పాఠశాల/కళాశాలలో క్యాండిల్ మార్చ్, ప్రతిజ్ఞ వేడుకలు నిర్వహించారు. వాసవ్య మహిళా మండలి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్సీ) కష్ణాజిల్లా కో– ఆర్డినేటర్ సిహెచ్.ఉషారాణి, సిఎస్ డబ్ల్యు ఆర్.దివ్య, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, రైటర్ రమేష్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ ప్రజల చిరకాల కోరిక అయిన ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఆరు నెలల్లో ప్రజలకు అందుబాటులో ఉంటుందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి అన్నారు. గురువారం స్థానిక పెదకాలువ సెంటర్‌లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి ఎంపి వల్లభనేని బాలశౌరి పరిశీలించారు. అనతరం అయన విలేకర్లుతో మాట్లాడుతూ గుడివాడ ప్రజల చిరకాల కోరిక అయిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయినట్లు చెప్పారు. గుడివాడ పట్టణంలోని మెయిన్ రోడ్డు నిర్మాణానికి 20 కోట్లతో ప్రతిపాదనలు పంపామని అవి త్వరలో ఆమోదం పొందనున్నట్లు తెలిపారు. జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్‌రావు, నిమ్మగడ్డ సత్యసాయి పాల్గొన్నారు.

బోద వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పలు గ్రామాల్లో బోద వ్యాధి నిర్ధారణా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డా.సంతోష చంద్రిక తెలియచేసారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాటాడుతూ క్యూలెక్స్ దోమ కాటు వల్ల బోధ వ్యాధి సంక్రమిస్తుందని, ఈ దోమ మురుగు నీటిలో వ్యాప్తి చెందుతుంది కాబట్టి ఇంటి పరిసరాలలో మురుగు నీరు ఉండకుండా చూసుకోవాలన్నారు. వైద్యాధికారి డా. సుధాప్రసుజా , సబ్ యూనిట్ ఆఫీసర్, శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఇఒలు తదితరులు పాల్గొన్నారు.

పాడి చెత్తకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిధిలోని ఉలవలపూడి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ రథం ద్వారా గురువారం పొడి చెత్తకు గృహ ఉపకరణకు సంబంధించిన నిత్యావసర వస్తువులను అందజేశారు. గ్రామ సర్పంచ్ పామర్తి కన్య భాస్కరరావు, గ్రామ కార్యదర్శి వాసవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

రాజధాని విస్తరణకే సిఎం మొగ్గు

భూ సమీకరణ చేయడానికి గ్రామ సభలు కూడా నిర్వహించారు. అయితే కొన్ని గ్రామాల్లో రైతులు వ్యతిరేకించారు. ఈ ఏడాది మే, జూన్‌లో తుళ్లూరు, తాడికొండ, అమరావతి, పెదకూరపాడు మండలాల్లో గ్రామసభలు నిర్వహించి అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులతో చర్చించారు. ఎక్కువ మంది రైతులు మలి విడత భూ సమీకరణను వ్యతిరేకించారు. అయినా ప్రభుత్వం జూన్ 24న జరిగిన మంత్రివర్గ సమావేశంలో మలివిడత భూ సమీకరణకు ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయం మేరకు జులై ఒకటిన భూ సమీకరణకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈమేరకు మున్సిపల్ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ జులై ఒకటిన ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి విడత ప్యాకేజీని తిరిగి ప్రకటించారు. అయితే 2015లో రాజధాని గ్రామాల్లో ఉన్న భూముల ధరలకు 2025లో రాజధాని బయట గ్రామాల్లో భూముల ధరలకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయని రైతులు వాదించారు. 2015లో రాజధానిలోని 29 గ్రామాల్లో భూముల ధరలు అతి తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు రాజధాని పరిసర గ్రామాల్లో భారీగా ధరలు పెరిగాయని, అందువల్ల ప్యాకేజి మార్చాలని కూడా కోరారు. తాడికొండ, పెదకూరపాడు ఎంఎల్‌ఎల వద్ద గ్రామ సభల్లోనే ఈ అంశాలను ప్రస్తావించారు. 2015లో రాజధాని గ్రామాలతోపాటు పరిసర ప్రాంతాల్లో కూడా ఎకరం రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షలు ఉండగా, ఇప్పుడు రూ.కోటి నుంచి రూ.3 కోట్ల వరకు పెరిగింది. దీంతో ప్రస్తుతం రాజధానికి భూములు ఇవ్వడానికి రైతులు వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వానికి భూమి ఇచ్చి ప్యాకేజి కింద ఇచ్చే 1250 గజాల స్థలం తీసుకోవడం కన్నా తాము ఎకరం అమ్ముకుంటే ఎక్కువ సొమ్ము వస్తుందనే ఆలోచనలో రైతులు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే మరో విడత సమీకరణ జరిగితే 29 గ్రామాల్లో భూముల ధరలు తగ్గుతాయని మొదటి విడత సమీకరణలో భూములిచ్చిన రైతులు వాదిస్తున్నారు. తాము ఆశించిన ధరలు రావడం లేదని ఇప్పటికే రాజధాని రైతులు అసంతృప్తిగా ఉన్నారు. అయితే గత నాలుగు నెలలుగా మలివిడత సమీకరణపై ప్రతిష్టంభన నెలకొనగా, తాజాగా సిఎం చంద్రబాబు రాజధానిని విస్తరించాలని రైతులతో నేరుగా చెప్పడంతో మలి విడత సమీకరణకు త్వరలో నోటిఫికేషన్లు రానున్నాయని తెలుస్తోంది.

12న ఘంటసాల బయోపిక్ విడుదల



విజయవాడ : 'మహానటి సావిత్రి సాంస్కృతిక కళా పీఠం సంక్షేమ సంఘం' ఆధ్వర్యంలో గురువారం రాత్రి గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై "పద్మశ్రీ ఘంటసాల గారు మన తరగని సంపద" మకుటంతో సినీ సంగీత విభావరి జరిగింది. ఈ సందర్భంగా కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. పరుచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా ఘంటసాల సినిమా విడుదలవుతుందని చెప్పారు. శ్రీనివాస్ (జి.ఎస్.మెలోడీస్) ట్రాక్స్ సమకూర్చిన విభావరిలో సుధారాణి, విష్ణుప్రియ, గుడిపాటి హరికష్ణ, చంద్రశేఖర్, జోసఫ్, రాయరాజు, ఆర్. మధుసూదనరావు తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పాడిన పాటలు అలరించాయి. కె.డేవిడ్ రాజ్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

పాత పద్ధతిలో టైపు పరీక్షలు నిర్వహించాలి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రతి 6 నెలలకు నిర్వహించే టైపు పరీక్షలు ఒక్క రోజుకు కుదించడం తగదని ది విజయవాడ కమర్షియల్ ఇన్స్టిట్యూట్స్ అసోసియేషన్ కార్యదర్శి డి.కృష్ణ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను రోజుకు 4 బ్యాచ్‌ల చొప్పున 2 రోజులకు 8 బ్యాచ్లు నిర్వహించేవారని తెలిపారు. ఒకరోజుకు పరిమితం చేయడం వల్ల టైపు మిషన్ల కొరత, సమయం కూడా సరిపోదన్నారు. విద్యార్థులపై ఒత్తిడి పెరిగి తప్పులు చేయడానికి అవకాశం ఉందన్నారు. తద్వారా పరీక్షలు తప్పడానికి ఆస్కారం కల్పించినట్లు భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 400లకు పైగా టైపు ఇన్స్టిట్యూట్లు స్వయం ఉపాధిగా మరాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి గతంలో మాదిరిగానే టైపు పరీక్షలు 2 రోజులు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో కెబిఎన్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఈ నెల 24న స్థానిక పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషులు, మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కెబిఎన్ కళాశాల విద్యార్థులు అనేక పతాకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. తమ విద్యార్థులు వి.రక్షిత గోల్డ్ మెడల్, బి.సత్య సిల్వర్ మెడల్, ఎం.నందిని బ్రాంజ్ మెడల్, వి.పావని బ్రాంజ్ మెడల్, యు.దీపక్ బ్రాంజ్ మెడల్, సిహెచ్.సిద్విన్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. త్వరలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరుగబోయే దక్షిణ, పశ్చిమ భారత స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు రక్షిత ఎంపికైనట్లు చెప్పారు. విజేతలను కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావును, విద్యార్థులను అభినందించి, సత్కరించారు.

నేడు సిద్ధార్థలో 'కురుక్షేత్ర' పోటీలు



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎంబిఎ విభాగం ఈ నెల 28న సిద్ధార్థ ఆడిటోరియంలో కురుక్షేత్ర పేరుతో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేశ్ తెలిపారు. కురుక్షేత్ర పోటీల గోడప్రతి (పోస్టర్)ను కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేశ్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎంబిఎ విభాగాధిపతి ఆచార్య రాజేశ్ సి.జంపాల మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా కురుక్షేత్ర పేరుతో విద్యార్థుల సృజన వెలికితీసేందుకు ఏటా పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ దఫా పోటీల్లో పాల్గొనేందుకు వివిధ కళాశాలల నుంచి 500 మంది పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. కురుక్షేత్ర సమన్వయకర్త, సహాయచార్యులు డాక్టర్ ఎం.డి.ఎస్ రహమాన్, అధ్యాపకులు డా. బి.బాబూ రాజేంద్రప్రసాద్,ఆర్ శ్రీనివాసరావు, అరుణ్ కుమార్, ఎ.శివనాగలక్ష్మి ఈ గోడప్రతి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పిపిపితో పట్టణ మౌలిక సదుపాయాలు, సేవలు ప్రైవేటుపరం

- **విరమించాలని టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ డిమాండ్**



ప్రజాశక్తి - విజయవాడ : పిపిపి విధానం పేరుతో పట్టణ మౌలిక సదుపాయాలను, సేవలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించే ప్రతిపాదనను విరమించుకోవాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ విజయవాడ నగర కార్యదర్శి ఎం.వి.ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగరంలోని బాలోత్సవ్ భవన్లో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో నీటి సరఫరా, ట్రాన్స్‌పోర్టు, గృహ నిర్మాణం, చెత్త తొలగింపు తదితర సదుపాయాలు, సేవల నిర్వహణను ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పిపిపి) పద్ధతిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. రాజ్యాంగం ప్రకారం వీటిని స్థానిక సంస్థలు నిర్వహించాల్సిన విధులన్నారు. ఈ విధులను ప్రైవేటుకు కంపెనీలకు అప్పగించటమంటే రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. 2029 నాటికి 12 మౌలిక రంగంలో అభివృద్ధికి రూ.66,253 కోట్లు అవసరమని, ఈ నేపథ్యంలోనే పట్టణాభివృద్ధి శాఖ పిపిపి విధానం తీసుకొస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వచ్చే మూడేళ్లలో ఏడాదికి సుమారు రూ.20 వేల కోట్ల చొప్పున ఖర్చు చేస్తామని చెబుతున్నారని గుర్తుచేశారు. రూ.2.79 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర బడ్జెట్లో పట్టణ ప్రజల కోసం ఏడాదికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేయలేరా అని ప్రశ్నించారు. అంతర్జాతీయ సంస్థల నుండి నిధులను పొందుతామని, మున్సిపల్ బాండ్లు, గ్రీన్ బాండ్లను జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అయితే ఇవన్నీ ప్రభుత్వం చేసే అప్పులేనని, వీటిని మళ్లీ ప్రజలే తీర్చాల్సి వస్తుందని అన్నారు. ఇవి చాలవన్నట్లుగా రాష్ట్రంలోని 18 అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీలోని 1300 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అమ్మి పట్టణాల్లో మౌలిక సదుపాయాలకు ఉపయోగిస్తామని ప్రకటించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పిపిపి విధానం ప్రవేశపెట్టడం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 2.30 లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందన్నారు. అయితే పిపిపి విధానం వల్ల ఉన్న ఉద్యోగాలు ప్రమాదమే ఎక్కువన్నారు. అంతేగాక పట్టణ సదుపాయాలను, సేవలను ప్రజలు డబ్బులు వెచ్చించి కొనుక్కోవాల్సి వస్తుందన్నారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వెళతాయన్నారు. అందువల్ల పిపిపి విధానాన్ని విరమించుకోవాలని, లేకపోతే ప్రజలు ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈసమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వి సాంబిరెడ్డి, వి.సుందరరామరాజు, ఎ.పున్నారావు, కె ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.



అలరించిన గాత్ర కచేరీ

విజయవాడ : స్థానిక దుర్గాపురంలోని శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాల ఆవరణలో గురువారం రాత్రి జరిగిన సాయి విఘ్నేష్ గాత్ర కచేరీ ప్రేక్షకుల్ని విశేషంగా అలరించింది. శ్రీ సద్గురు సంగీత సభ 32వ వార్షిక సంగీత మహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు కచేరీలో విఘ్నేష్ ఎంచుకున్న కీర్తనల కతుల 'కాలప్రమాణం' బ్యాలెన్స్ గా నప్పింది. నిన్ను కోరి వర్ణం... (వసంత రాగం.. ఆది తాళం.. తచ్చూర్ సింగరాచారి రచన), జయ జయ జయ జానకీ.. (నాట రాగం.. ఝంపె తాళం.. పురంధర దాసరు రచన), ఎన్నేరము.. (పూర్వి కల్యాణి రాగం.. మిశ్రచాపు తాళం.. శ్యామశాస్త్రి రచన), చక్కని రాజ మార్గము.. (ఖరహరప్రియ రాగం.. చౌక -ఆది- తాళం.. త్యాగరాజ స్వామి రచన) తదితర కీర్తనలకు వయోలిన్ పై పప్పు జ్ఞానదేవ్, మదంగంపై కె.సద్గురుచరణ్, ఘటంపై ఎం.హరిబాబు సహకారం కార్యక్రమాన్ని పండించింది. సిద్ధార్థ అకాడమీ సాంస్కృతిక సంస్థ 'ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం' సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో తొలుత "సభ" నాయకులు, కచేరీ బందం వారు జ్యోతి ప్రజ్వలన గావించారు. కళాకారుల్ని నిర్వాహకులు సన్మానించారు.

ప్రతిభకు వైకల్యం అడ్డుకారాదు

- **కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



ప్రజాశక్తి-విజయవాడ: వైకల్యమనేది మనిషికే గాని మనసుకు కాదని ప్రతిభ ముందు వైకల్యం చిన్నబోతుందని క్రీడలలో రాణించడం ద్వారా విభిన్న ప్రతిభావంతులు సకలాంగులకు దీటుగా సత్తాను చాటాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. తొలుత కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడాకారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకల్యమనేది మనిషికే గాని మనస్సుకు కాదన్నారు. విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన తోడ్పాటును అందిస్తే ఎటువంటి విజయాలనైన సొంతం చేసుకుంటారని ఇటీవల జరిగిన అంధుల తొలి టీ20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలలో మన దేశం విజయం సాధించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. భారత్ జట్టులో స్థానం పొంది విజయంలో కీలక పాత్ర పోషించిన క్రికెటర్లు టి.దీపిక కరుణ కుమారిలను ఆదర్శంగా తీసుకుని క్రీడలలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతిభావంతులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంతో పాటు మానసిక స్థైర్యాన్ని నింపేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధులు సహకార కార్పొరేషన్ చైర్మన్ జి.నారాయణ స్వామి మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర అంతర్జాతీయ స్థాయిలోనూ విజేతలుగా నిలిచేలా అధికారులు విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు వి. కామరాజు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయిలో జూనియర్ సీనియర్ మహిళలు, పురుషుల విభాగాలలో చెస్, క్యారమ్స్, సాఫ్ట్ బాల్, వాలీబాల్, రన్నింగ్, ట్రై సైకిల్ రేస్, షాట్పుట్, డిస్కస్ త్రో వంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికలాంగుల సంక్షేమ శాఖ పర్యవేక్షకులు ప్రశాంతి, విభిన్న ప్రతిభావంతులు బాలికల వసతి గృహం, మెడోన్నా మూగ బధిరుల కళాశాల, మానసిక వికాస కేంద్రం, ప్రేమ వికాస్, అంకిత చారిటబుల్ ట్రస్ట్, సెయింట్ అన్ని సొసైటీ ప్రేమ్ నికేతనని స్కూల్, సత్యసాయి చేయూత సొసైటీ, జీవజ్యోతి రెసిడెన్సిల్ స్కూల్, శ్రీ విద్య సోషల్ సర్వీస్ స్కూల్, మెర్ల రామమ్మ మెమోరియల్ ట్రస్ట్, శిరిష రహబిలిటీషన్ సెంటర్, కెడివి ట్రస్ట్, విజయ మేరీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఫర్ బ్లైండ్‌లకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో అమ్రిత సాయి విద్యార్థులకు ఉద్యోగాలు



ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల పరిటాల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 2025-26 బ్యాచ్ విద్యార్థులకు గురువారం ప్లేస్మెంట్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ కె.రామ మోహనరావు మాట్లాడుతూ కళాశాలలో అకడమిక్ ప్రోగ్రాంతో పాటు విద్యార్థులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. దీని ఫలితంగా 2025 బ్యాచ్ బి.టెక్, పాలిటెక్నిక్ విద్యార్థులు మొదటి దశ ప్లేస్ మెంట్స్‌లో 296 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం గర్వకారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ మాట్లాడుతూ ఈ ఏడాది మొత్తం 17 కంపెనీలలో తమ కళాశాల విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ నిర్వహించామని, బి.టెక్‌లో 14 కంపెనీలకుగాను 268 విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. ఇంటెల్లిపాత్ కంపెనీలో అమ్రిత సాయి విద్యార్థులు రూ.8 లక్షల వార్షిక వేతనంతో సత్తా చాటారని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థులు 28 మంది మొదటి దశ ప్లేస్‌మెంట్‌కు ఎంపికయ్యారని తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి. చిరంజీవి పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి



ప్రజాశక్త-విజయవాడ అర్బన్ : టెట్ నుండి ఇన్‌సర్వీస్ టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌కు యుటిఎఫ్ నేతలు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల కంటే ఎక్కువ సర్వీస్ కలిగిన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పుపై దృష్టి పెట్టాలని, వెంటనే సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయాలని, విద్యా హక్కు చట్టంలో సెక్షన్ 23(2) కు సవరణ చేయాలని తెలిపారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ.. టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ డిసెంబర్ 9, 10 తేదీల్లో డివిజన్ స్థాయిలో నిర్వహించే ర్యాలీలు, 18న జిల్లా స్థాయిలో చేపట్టే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. అప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే జనవరి 29న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద దేశ వ్యాప్తంగా ఎస్టీఎఫ్ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్, ఏ గోపాలకృష్ణ, ఎం.శ్రీనివాసరావు, షేక్ బాజీ, ఎం.డి.హజ్మతుల్లా, ఎంఎం.సీతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.